# పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

- హాలియా మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

హాలియా, అక్టోబర్ 5 : పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా గురువారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం 4వ వార్డులో జీఓ 58,59 కింద దరఖాస్తు చేసుకున్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్ల పట్టాలను 45 మందికి ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలవుతున్నాయన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా హాలియా మున్సిపాలిటీలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఆసరా పింఛన్ రూ.600 మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. హాలియా మున్సిపాలిటీలో సాగర్ రోడ్డులో సాయిబాబ గుడి వెనుక భాగంలో సర్వేనంబర్ 48లో పేదలకు ఇండ్ల స్థలాలకు పట్టాలు అందించడంలో జానారెడ్డి విఫలమయ్యారని, 2018లో బీఆర్ఎస్ పార్టీ గెలిచిన తర్వాతే పేదలకు ఇడ్ల పట్టాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ స్థలాల్లో ఇడ్లు నిర్మించుకున్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ 58, 59 కింద పట్టాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం 4వ వార్డులోని ఆడపడుచులకు ఎమ్మెల్యే భగత్‌కుమార్ బతుమక్మ చీరెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నల్లగొండ సుధాకర్, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, తాసీల్దార్ జయశ్రీ, ఎడవల్లి మహేందర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, కౌన్సిలర్లు ప్రసాద్‌నాయక్, నల్లబోతు వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురభి రాంబాబు, మైనార్టీ నాయకుడు బాబుద్దీన్, అన్వరుద్దీన్, బొమ్మిశెట్టి ఆంజనేయులు, మాతంగి కాశయ్య, షకీల్, బందిలి సైదులు, జింకల ప్రసాద్, రావిళ్ల చెన్నయ్య, కిలారి కృష్ణ, రావులపాటి ఎల్లయ్య, సైదాచారి, బుర్రి మొగలయ్య జానకిరాములు పాల్గొన్నారు.

### కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

హాలియా : నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 242 మంది పేదలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను గురువారం హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ పంపిణీ చేశారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, ఈ సంక్షేమం ఇలాగే కొనసాగించేందుకు ప్రజలంతా బీఆర్ఎస్‌కు ఓటేసి అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ ఇరిగి పెద్దులు, హాలియా, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్లు జవ్వాజి వెంకటేశం, మర్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ ఆడెపు రామలింగయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కర్ణ బ్రహ్మానందరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు పోశం శ్రీనివాస్‌గౌడ్, ఉడ్తూరు శ్రీనివాస్‌రెడ్డి, పాదిల శ్రీను, సురభి రాంబాబు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిడిగం నాగయ్య, ఎన్నమల్ల సత్యం, పోతుగంటి తిరుమల్, హరికృష్ణ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

పోటోరైటప్(5ఎన్ఎస్ఆర్30) పెద్దవూర మండలంలోని పూల్యాతండలోని లో లేవల్ పంప్‌హౌజ్‌లో డీ8,9పనులను పరిశీలిస్తున్నా ఎమ్మెల్యే నోముల భగత్

### వారంలోపు డిస్ట్రిబ్యూటరీల పనులు పూర్తి చేయాలి

పెద్దవూర : మండలంలోని పూల్యాతండలో లో లెవవల్ పంప్‌హౌస్ నుంచి రూ. 2.47 కోట్లతో చేపట్టిన 8,9 డిస్ట్రిబ్యూటరీల పనులను వారంలోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే నోముల భగత్ అధికారులను ఆదేశించారు. గురువారం పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి మాట్లాడారు. ఈ లిఫ్ట్ ద్వారా 7 వేల ఎకరాలకు ప్రత్యక్షంగా, 3 వేల ఎకరాలకు పరోక్షంగా సాగునీరు అందుతుందన్నారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ గుంటక వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జటావత్ రవినాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం పంపత్, కర్ణ బ్రహ్మారెడ్డి, డీఈఈ లలిత, ఏఈ రావిరాజు, క్వాలిటీ కంట్రోల్ అధికారి గుణ సుందరి, ఏఎంసీ చైర్మన్ గజ్జెల లింగారెడ్డి, నాయకులు షేక్ బషీర్, రాజేశ్‌నాయక్, శ్రీకర్‌నాయక్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

హాలియా : అనుముల మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గురువారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



డిండి ప్రాజెక్టులో చేప పిల్లలు వదులుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

## సీఎం కేసీఆర్ పాలనలో కుల వృత్తులకు పూర్వవైభవం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

డిండి, అక్టోబర్ 5 : సీఎం కేసీఆర్ పాలనలో కుల వృత్తులకు పూర్వ వైభవం చేకూరిందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. పలు పనులకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం ఉచితంగా అందించిన 14 లక్షల చేప పిల్లలను డిండి ప్రాజెక్టులో వదిలారు. డిండి పట్టణంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. మత్స్యకారుల జీవనోపాధి కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులు, రిజర్వాయర్లలో ఉచితంగా చేపపిల్లలను వదులుతున్నట్లు చెప్పారు. మత్స్యకార్మికులకు సబ్సిడీపై లగేజీ ఆటోలు, మోపెడ్‌లు, పరికరాలు అందించినట్లు పేర్కొన్నారు. డిండి పట్టణం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ సునీతాజనార్ధన్‌రావు, రైతుబంధు సమితి అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్‌రావు, స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మాకాశన్న, పీఏసీఎస్ చైర్మన్లు శ్రీనివాస్‌రావు, నాగార్జున్‌రెడ్డి, ఎంపీటీసీలు రాధిక, వెంకటయ్య, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి జంగారెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, గుర్రం రాములు, గోపాల్‌రావు, గిరమోని శ్రీను, భగవంతరావు, వెంకటయ్య, చంద్రయ్య, సురేశ్, శ్రీనివాస్‌గౌడ్, కలీం పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు

- డీఆర్‌డీఏ పీడీ కాళిందిని



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ కాళిందిని

పెద్దవూర, అక్టోబర్ 5 : ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పావని డీఆర్‌డీఏ పీడీ కాళిందిని హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 12వ విడుత సామాజిక తనిఖీ బహిరంగ సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 26 గ్రామ పంచాయతీల్లో జరిగిన పనులు, వాటి ఖర్చుల వివరాలను ఆయా గ్రామాల ఆడిట్ అధికారులు సభలో చదివి వినిపించారు. నాలుగు సంవత్సరాల్లో సుమారు రూ. 21కోట్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. సభలో ఎంపీడీఓ రమేశ్ దీన్‌దయాల్, అధికారులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి వరం

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి

వేములపల్లి, అక్టోబర్ 5 : పేదింటి ఆడబిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం వరమని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన కొమ్మనబోయిన ఆంజనేయులు-మంగమ్మ దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా ప్రభుత్వం మంజూరు చేసిన రూ.1,00,116 కల్యాణలక్ష్మి చెక్కును గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నదన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జానకిరాములు, నాయకులు సైదులు, కొమ్మనబోయిన లింగయ్య, బారి రాములు, సోమనబోయిన సైదులు, చినసైదులు, కందిమల్ల సైదిరెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : వైద్యాధికారి

దేవరకొండరూరల్, అక్టోబర్ 5 : వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి విజయ సూచించారు. గురువారం మండలంలోని బద్యానాయక్‌తండాలో తూర్పుపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. పలువురి నుంచి రక్త నమూనాలు సేకరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబోతు సీత, హెల్త్ అసిస్టెంట్ వినోద్, సిబ్బంది చారి, అనిత, రమాదేవి పాల్గొన్నారు.

## లారీ ఢీకొని యువకుడి మృతి

దామరచర్ల, అక్టోబర్ 5:మండల కేంద్రంలో గురువారం రాత్రి బైక్‌ను లారీ ఢీకొనడంతో దామరచర్లకు చెందిన అనిపిరెడ్డి నర్సిరెడ్డి (30) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సిరెడ్డి మండలంలోని యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం డ్యూటీ నుంచి ఇంటికి వచ్చి భోజనం చేసిన తర్వాత తిరిగి పవర్‌ప్లాంట్‌కు బైక్ బయల్దేరాడు. దామరచర్ల శివారులో వీర్లపాలెం వైపుగా వెళ్తున్న లారీ బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. దాంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.

## రైతుల భూ సమస్యలు త్వరలో పరిష్కారం

- ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి

చందంపేట, అక్టోబర్ 5 : గ్రామీణ ప్రాంత రైతుల భూ సమస్యలను పరిష్కరించి అర్హులైన రైతులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి అన్నారు. ధరణిలో భూ సమస్యలపై రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను గురువారం తాసీల్దార్ కార్యాలయంలో ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధరణిలో పేరు, ఊరు, ఫొటో, మిస్సింగ్ సర్వే నెంబర్ వంటి అంశాలపై తప్పులు దొర్లినట్లు రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డుల పరంగా అర్హులైన రైతులను గుర్తించి న్యాయం చేస్తామన్నారు. ఇప్పటికే కొంత మంది రైతుల జాబితాను పరిశీలించి ధరణిలో నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆమె వెంట తాసీల్దార్ రాములు, ఆర్ఐ నజీర్ ఉన్నారు.

## మహిళ అదృశ్యం

త్రిపురారం, అక్టోబర్ 5: మండల కేంద్రానికి చెందిన షేక్ హబీబ్‌పాషా భార్య షేక్ మల్లికాబీ బుధవారం మధ్యాహ్నం నుంచి కనిపించడం లేదని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.వీరశేఖర్ తెలిపారు. హబీబ్‌పాషాతో ఆమెకు ఏడు సంవత్సరాల క్రితం వివాహం కాగా కూతురు, కుమారుడు ఉన్నారు. తాను సూసైడ్ చేసుకుంటున్నట్లు మల్లికాబీ ఉత్తరం రాసి పెట్టి వెళ్లిందని, ఆమె 5 అడుగుల ఎత్తు, చామనఛాయలో ఉందని, ఇంట్లోంచి వెళ్లేటప్పుడు బుర్ఖా ధరించి ఉందని ఎస్ఐ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు సెల్ నం.8712670196కు తెలుపాలని సూచించారు.

## నేటి నుంచి బతుకమ్మ చీరెల పంపిణీ

చందంపేట, అక్టోబర్ 5 : ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ కానుకగా అందిస్తున్న చీరెలను శుక్రవారం నుంచి పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ రాములునాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 28 గ్రామపంచాయతీలకు 12,300 చీరెలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

## యువతకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ



స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ బాలాజీనాయక్

అడవిదేవులపల్లి, అక్టోబర్ 5: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ మహిళలకు బతుకమ్మ చీరెలు, గ్రామాల్లోని యువతకు క్రీడా కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా కానుకగా ఆడబిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, వైస్ ఎంపీపీ కూరాకుల మల్లీశ్వరీగోపినాథ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొత్త మర్రెడ్డి, ఎంపీడీఓ మసూద్‌షరీఫ్, ఎంపీటీసీలు, సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన అంగన్‌వాడీ సిబ్బంది



విధుల్లో చేరుతున్నట్లు సీడీపీఓకు పత్రం అందిస్తున్న అంగన్‌వాడీలు

దేవరకొండ, అక్టోబర్ 5 : అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో తాము సమ్మె విరమించి విధుల్లో చేరుతున్నట్లు మండల అంగన్‌వాడీ సిబ్బంది గురువారం దేవరకొండ సీడీపీఓకు వినతి పత్రం అందించారు. తమ సమస్యలపై స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ హామీ ఇవ్వడంతో విధుల్లో చేరినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పల్లా దేవేందర్‌రెడ్డి, అనిత, భవాని, ధనలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.